# పేదోళ్లకో న్యాయం పెద్దోళ్లకో న్యాయం

- హైడ్రాపైన కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- అక్రమాలకు పర్మిషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- ఇప్పుడు కూల్చివేతలు ప్రారంభించింది కాంగ్రెస్సే
- పేదల ఇళ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** పేదల్ల గూడు కూల్చుతున్నారంటూ రేవంత్ రెడ్డి పై మండిపడ్డ కేటీఆర్ హైడ్రా పేరుతో పేదవాళ్ల బతుకులను రోడ్డుపై వేస్తున్నారు. గరీబోళ్లకు ఒక న్యాయం. సీఎం అన్న తిరుపతి రెడ్డికి ఒక న్యాయమా? దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వాళ్లపై చర్యలు తీసుకో. హైదరాబాద్‌లో అక్రమంగా పర్మిషన్ ఇచ్చిందే మీ కాంగ్రెస్ కాదా? పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు. వారికి అండగా ఉంటుంది, రేవంత్ రెడ్డి కుటుంబం రాష్ట్రాన్ని పంచుకొని స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు. మాదాపూర్‌లో తిరుపతి రెడ్డి కమీషన్ల దుకాణం తెరిచిండని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పిండు, శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక ఖాయం. బీఆర్ఎస్ గెలుపు పక్కా. తెలంగాణ లో భవన్‌లో శేరిలింగంపల్లి పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్, హైదరాబాద్ లో మనం భారీ మెజార్టీలతో క్లీన్ స్వీప్ చేసినం. హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ఓటు వేయలేదని ప్రజలపై పగ బట్టిండు. ఆటో డ్రైవర్లు, బస్తీ వాసులు, పేదలపై సీఎం పగ బట్టిండు. సీఎం అన్నకు ఒక న్యాయం, గరీబోళ్లకు ఒక న్యాయమా? తిరుపతి రెడ్డిని ముట్టాలంటే ఆయనకు అన్ని భద్రతలు కల్పించారు. బీఆర్ఎసోళ్లు అడుగుతున్నారంటూ ఒక నోటీసు డ్రామా చేసి స్టే తెచ్చుకునేటట్టు చేశారు. కానీ గరీబోళ్ల పుస్తకాలు, సామాన్లు తీసుకుంటామంటే కూడా వారికి సమయం ఇవ్వటం లేదు. బిల్డింగ్ లు నిర్ధాక్షణ్యంగా కూల్చేస్తారు. పేదవాన్ని నిర్దాక్షణ్యంగా రోడ్డున పడేస్తున్నారు. మనం కన్ స్ట్రక్షన్ చేశాం. ఈయన మాత్రం డిస్ట్రక్షన్ చేస్తుండు. మనం డబుల్ బెడ్ రూమ్ లు, ఫ్లై ఓవర్లు, ఎస్టీపీలు కట్టినం. ఈ ముఖ్యమంత్రి మాత్రం 9 నెలల్లో బెదిరింపులు, కూలగొట్టుడు, బ్లాక్ మెయిలు చేస్తున్నాడు. నాగార్జున కు సంబంధించిన నిర్మాణాన్ని కూల్చేశారు మంచిదే. కానీ పర్మిషన్ ఇచ్చిందెవడు. ఎవ్వడు పర్మిషన్ ఇచ్చిండు వాళ్లపై చర్యలు తీసుకో దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్సే. మనం ఆక్రమణలను ప్రోత్సహించామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసలు పర్మిషన్లు ఇచ్చినోళ్లను బయటకు తీయండి. అవన్నీ మీ కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన పర్మిషన్లే. నాగార్జునకు నోటీసులు ఇస్తే వాళ్లు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. పట్నం మహేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లు దమ్ముంటే కూలగొట్టు. పేదవాళ్ల కు ఎవరు అండగా లేరని వారిపై దౌర్జన్యం చేస్తారా? పేదవాళ్లే దిక్కులేక ఎక్కడైనా నాలాలపై ఇళ్లు కట్టుకుంటారు. మ్యానవత్వం ఉన్న ప్రభుత్వమైతే వాళ్లకు నోటీసులు ఇవ్వలే. లేదంటే వాళ్లకు వేరే ఇళ్లు ఇవ్వాలే. నీకు నీతి ఏమైనా ఉందా? మేము కట్టిన 40 వేల డబుల్ బెడ్ రూమ్ లు ఉన్నాయి. నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ ఇళ్లను పేదవాళ్లకు ముందు ఇవ్వు. హైడ్రా కు చుట్టం లేకపోతే అనుముల తిరుపతి రెడ్డిని ఎందుకు వదిలిపెడుతున్నారు. పేదలకు అండగా ఉండేందుకు త్వరలోనే హైదరాబాద్ ఎమ్మెల్యేలతో మీటింగ్ పెడతాం వాళ్లకు అండగా ఉంటే కార్యక్రమాలను కేసీఆర్ పర్మిషన్ తో చేపడతాం. మా కన్నా ఎక్కువ పనులు చేసి ప్రజలకు మంచి చెయ్యి. లేదంటే మేము ఊరుకోం. ప్రతిపక్షంలో ఉన్న సరే శేరిలింగంపల్లి కార్యకర్తల్లో ఎంతో కసి కనిపిస్తోంది. శేరిలింగంపల్లిలో బరాబర్ ఉప ఎన్నిక వస్తది. వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. ఏ తక్కువ చేసింది పార్టీ. ఎందుకు పార్టీ మారివన్. శ్రీధర్ బాబు అతి తెలివితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకున్నారు అంటున్నారు. మరి శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన సన్నాసి, దౌర్భాగ్యుడు, వెధవ ఎవరో శ్రీధర్ బాబు చెప్పాలి. మనం మనోడు కాదంటున్నాం. వాళ్లు మనోడు కాదంటాడు. వాళ్ల బతుకు ఎటు కాకుండా పోయింది. ఇంటింటికి వెళ్లి నువ్వే చేర్చుకున్నవ్ కదా ముఖ్యమంత్రి ఇప్పుడు వాళ్ల బతుకు జూబ్లీ బస్టాండ్ అయ్యింది. మొన్నటి హైకోర్టు తీర్పుతో వాళ్ల గుండెల్లో వణుకు మొదలైంది. అందుకే నీతి బహ్యామైన పనులు చేస్తున్నారు. దమ్ము, ధైర్యం ఉంటే మేము ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పుమంచి పనులు చేస్తే ఉప ఎన్నికలు పెట్టి గెలువు నువ్వు చేస్తున్నవి గలీజ్ పనులు. అటు ప్రజలు%ౌ%మీ ఢిల్లీ పెద్దలు కూడా చూస్తున్నారు. ఎన్ని హామీలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండి. అవ్వ, తాతలకు నాలుగు వేలు ఫించన్ అన్నారు. ఉన్న రెండు వేలు కూడా దిక్కులేవు. ఆ రకంగా పెద్ద మనుషులను మోసం చేసిండు. గెలిచిన మరుసటి రోజే 2 లక్షల రుణమాఫీ చేస్తా అన్నాడు. 49 వేల కోట్ల రుణమాఫీ ని 12 వేల కోట్లతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ పొల్లాల్లో సెల్ఫీలతో నిరసన చెబుతున్నారు. రైతు భరోసా అన్నాడు. కానీ అసలు సీఎం కుర్చీకే భరోసా లేని పరిస్థితి. ఖమ్మం బాంబా, నల్గొండ బాంబా అర్థం కాక భయంతో ఉన్నాడు. ఆడపిల్లలకు తులం బంగారం అన్నావ్. మీ ప్రభుత్వం వచ్చాక పెళ్లిళ్లు చేసుకున్న ఆడపిల్లలందరికీ బంగారం ఇవ్వలే. యువకులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నట్లుగా ఒకే అబద్ధాన్ని వందల సార్లు చెప్పి యువతను నమ్మించిండు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ కు తీసుకొచ్చి ఏటా 2 లక్షల ఉద్యోగాలంటూ నమ్మబలికారు. కానీ మనం ఇచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చామంటూ నోటికి వచ్చినట్లు సంఖ్య చెబుతుండు. నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చావంటే కేసీఆర్ ను తిడుతూ దబాయించి బెదిరిస్తున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారంట. సచివాలయం, అంబేడ్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఫ్లై ఓవర్లు ఎక్కడ చూసిన కేసీఆర్ ఆనవాళ్లే కనిపిస్తాయి. తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటాడు చిట్టి నాయుడు. అయ్యప్ప సోసైటీలో తిరుపతి రెడ్డి ట్యాక్స్ వసూలు చేస్తున్నారు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పాడు. తిరుపతి రెడ్డి ఆఫీస్ కు వెళితే కమిషన్లు, సెటిల్ మెంట్ల దందా నడిపిస్తున్నారని మీ ఎమ్మెల్యేనే చెప్పారు. చిట్టి నాయుడు అన్నదమ్ముళ్లు ఏడుగురు మొత్తం తెలంగాణను పంచుకున్నారు. చిట్టి నాయుడు కు సంబంధించిన వాళ్లంతా తెలంగాణలో స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు. ముఖ్యమంత్రి బంధువులు, సీఎం చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ఢమాల్ అన్నది. ఇప్పటి వరకు ఈ సీఎం ఢిల్లీకి 23 సార్లు పోయిండు. రాష్ట్రంలో మాత్రం ఒక్క కొత్త పథకం కూడా పెట్టలేదు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తా అని చెప్పాడు కదా? మరీ ఒక్కటైనా చేసిండా? శేరిలింగంపల్లి కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదు. శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక వస్తది. మీ దాంట్లోంచే కొత్తగా ఒక ఎమ్మెల్యే వస్తాడు. మీకు ఏ బాధ వచ్చిన సరే ఒక్క ఫోన్ కాల్ వస్తాం. కొత్తగా కమిటీలు వేసుకుందాం. పార్టీ మారిన వాళ్లు బాధపడుతూ మళ్లీ వస్తామని చెబుతున్నారు. కేసీఆర్ యాదికి వస్తున్నాడు అని ఒక ముస్లిం సోదరుడు మాట్లాడుతున్నాడన్నారు.




# నవభూమి

## తెలంగాణ అనుబంధం

25 సెప్టెంబర్,2024 బుధవారం పేజిలు:5

www.epaper.navabhoomi.in





## త్వరలోనే శేరిలింగంపల్లికి

# ఉప ఎన్నిక

- మీ ఎమ్మెల్యే గాంధీ మొన్ననే జంప్ కొట్టిండు
- గాంధీని మనం మనోడు కాదంటున్నం..
- గాంధీని వాళ్లూ మావోడు కాదంటున్నరు..
- ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది
- తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన కేటీఆర్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 24:** శేరిలింగంపల్లి అసెంబ్లీకి త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మంత్రి శ్రీధర్ బాబులపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, భారతీ నగర్ కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ కొన్ని కథలు చెప్పి, మరి కొన్ని వ్యంగ్యాస్త్రాలు విసిరి, తీవ్ర ఆరోపణలు చేసి కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నం చేశారు. మీ ఎమ్మెల్యే గాంధీ మొన్ననే జంప్ కొట్టిండు.. త్వరలోనే ఉప ఎన్నిక వస్తుంది.. అందరూ సిద్ధంగా ఉండి మడతపెట్టి కొట్టాలె.. అంటూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. మీ ఎమ్మెల్యే గాంధీని మనం మనోడు కాదంటున్నం, వాళ్లూ మావోడు కాదంటున్నరు, చివరికి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది అంటూ ఎద్దేవా చేశారు. హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు భయం పట్టుకుందని, ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మీ ఎమ్మెల్యే పోవచ్చు కొంతమంది కార్పొరేటర్లు కూడా పోవచ్చు కానీ ఈ సమావేశంలో ఉన్న వాళ్లకే ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పది మంది కార్పొరేటర్ టికెట్లు కూడా ఇక్కడికి వచ్చిన కార్యకర్తలకే ఇస్తామని కేటీఆర్ వారిలో ఆశలు రేపాడు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కొత్త కమిటీలు వేసుకుందాం, డివిజన్ల వారీగా కమిటీలు వేసుకుందాం, పార్టీని నిలబెట్టుకుందాం అంటూ కేటీఆర్ భరోసా ఇచ్చాడు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబ, మాధవరం రంగారావు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎస్.పురుషోత్తం యాదవ్, వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, మారబోయిన రవి యాదవ్, రవీందర్ యాదవ్, గుర్ల తిరుమలేష్, జమీర్, జనార్ధన్, గోపరాజు శ్రీనివాస్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** కేవలం ఎనిమిది నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ భుజ్యా నాయక్ కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మండలంలకు ఇండోర్ స్టేడియం, ఆర్అర్బి పంచాయతీరాజ్ తదితర శాఖల ద్వారా రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను గ్రామాలను తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని ఆయన తెలిపారు.

# నూతన గృహప్రవేశం ఫంక్షన్‌లో పాల్గొన్న చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేల భీమ్ భరత్



**మొయినాబాద్ సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి-** నూతన గృహప్రవేశ ఫంక్షన్ లో పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షరీఫ్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ ఫంక్షన్ కి చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ హాజరై నూతన గృహాన్ని ఓపెన్ చేయడం జరిగింది.. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మలి మానేయ్యా గారు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.. అదేవిధంగాఅక్టోబర్ 14న జాన్ వెలిసరీస్ గారి 321 జన్మదిన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ ని ఆహ్వానించిన క్రిస్టియన్ సోదరులు. పాల్గొన్నారు

# నవోదయ ప్రవేశ పరీక్ష గడువు తేదీ పొడిగింపు

**చొప్పదండి, సెప్టెంబర్ 24 (నవభూమి):** పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు అక్టోబర్ 7వ తేదీ వరకు పొడిగించారని ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. అక్టోబర్ 8, 9 తేదీలలో జెండర్ ,కేటగిరి, ఏరియా, డిజేబులిటీ లలో పొరపాట్లు సరిదిద్దుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## వెంకట్రాంపురం అంగన్వాడి కేంద్రంలో

# పోషణ్ అభియాన్ కార్యక్రమం

- సామూహిక శ్రీమంతాలు
- సామూహిక అన్న ప్రసన్నాలు








**బయ్యారం-నవభూమి సెప్టెంబర్ 24-** బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజు పోషణ అభియాన్ పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడి టీచర్ రాగం విజయ ఆదర్శం లో ఈ కార్యక్రమాన్ని వివరించారు. గర్భిణీలకు, బాలింతలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు సద్వినియం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలని అంగన్వాడి కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు ఇవ్వాలన్నది ఈ పోషణ అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం పేర్కొన్నారు. పిల్లల బరువును కొలతలను చేసి వారికి ఎలాంటి పోషక పదార్థాలు ఇవ్వాలో అవగాహన కల్పించారు. పిల్లల వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలి అని సూచించారు. మత, శిశు, సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని సూపర్వైజర్ సరదాభి అన్నారు. ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్ పేరిట మాస ఉత్సవాలను నిర్వహిస్తుంది తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారం నుండి చివరి వారం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్. సరదాభి బయ్యారం పిహెచ్సి డాక్టర్ సాగర్, స్పెషల్ ఆఫీసర్ లింగరాజు, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, ఏఎన్ఎం అరుణ, ఆశలు, వర్కర్స్,వెల్ఫేర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన

- మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం






**కాటారం,సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్.మౌనిక ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం లో పిల్లలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేసారు.పిల్లలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.హ్యాండ్ వాష్ గురించి,వంట శాలను, పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలియజేసారు.వండిన పాత్రల మీద ఎప్పటికీ మూతలు పెట్టుకోవాలని, త్రాగునీటి మీద మూతలు పెట్టి ఉంచాలని,పిల్లలకు ఏప్పటి కప్పుడు వేడి ఆహార పదార్థాలను తయారు చేసి పెట్టాలని సూచించారు.పిల్లలకు భోజనానికి ముందు భోజనానికి తర్వాత హ్యాండ్ వాష్ గురించి తెలియజేసి వారిని పర్యవేక్షించాలి అని తెలియ జేశారు.ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఏంఎల్ఏచ్ పి డాక్టర్ వందన,టి.సమ్మయ్య, ఏఎన్ఎం జె.శ్యామల,ఆశా రాజేశ్వరి హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు మనమంతా పాటుపడాలి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (నవభూమి ప్రతినిధి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు మనమంతా పాటుపడాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రపరిచారు. చెత్త, చెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని అన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతియటా ఒక్క మొక్కను నాటి దానిని పరిరక్షించాలని సూచించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడిన వారవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కమీషనర్ బాలకృష్ణ, ఏఈ వీరాంజనేయులు, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ స్టేడియాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం,సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం సాయంత్రం తిమ్మన్నకుంటలో మినీ స్టేడియం కొరకు కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్కు శ్రావణ్ కుమార్ సోమవారం రోజున ప్రజావాణీ లో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మినీ స్టేడియం స్థలాన్ని సందర్శించి,ఐదు ఎకరాల 26 గుంటలు స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి పగడ్బంధీగా కాంపౌండ్ లోపల వాకింగ్ ట్రాక్,రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలియజేసాడు.మినీ స్టేడియం కు కేటాయించిన 5 ఎకరాల 26 గుంటలు స్థలానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటుగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు,పిర్యాదు దారుడు జక్కు శ్రావణ్ కుమార్, అధికారులు,నాయకులు పాల్గొన్నారు. మినీ స్టేడియం కలను కలగానే మిగుల నీయకుండ ప్రజలందరూ ముందుకు వచ్చి సహకరించగలరని నాయకులు కోరారు.ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జీవనాధారం కోల్పోతున్న చిరు వ్యాపారులు స్థలాలు కేటాయించాలని ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 24 ( నవభూమి ) :** భీమారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ఊర చెరువు సర్వే లో మెయిన్ రోడ్డును అనుకోని వున్నటువంటి చిరు వ్యాపారుల టేల లకు రెవిన్యూ సిబ్బంది నోటీసులు ఇవ్వడం జరిగింది. వీరంతా చాలా సంవత్సరాల నుండి టేలలు ఏర్పాటు చేసుకొని కులవృత్తులు మరియు చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు ఈ క్రమంలో వచ్చిన నోటీసులను చూసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఇవే వీరి జీవనాధారం కావడంతో టేలలను తొలగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని ప్రజా ప్రతినిధులు మాకు స్థలాలు కేటాయించి జీవనాధారం చూపాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాదితులు కొత్త సత్తిరెడ్డి, బాసాని కొమురయ్య, గోదారి రాజేష్, మామిడి సత్యనారాయణ, మెండే మల్లేష్, ఆవిడపు రాములు, మరియు టైలర్ సత్యం, రాజబాపు, మామిడి వెంకటేష్, రాజు బాధితులు అందరూ పాల్గొన్నారు

## ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిది

**చొప్పదండి, సెప్టెంబర్ 24 (నవభూమి):** రెగ్యులర్ గా చదువులేని వారికీ ఓపెన్ స్కూల్ ఓ వరమని కరెస్పాండంట్ దేవానంద్, కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ అన్నారు. పట్టణం లోని ఎక్సలెంట్ హై స్కూల్లో అడ్మిషన్లు తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో జరుగుతున్నాయని తెలిపారు. పెద్దవాల్లకు, చదువు మధ్యలోనే మానేసిన వారికి, ఉద్యోగం చేస్తూ ప్రమోషన్ పొందాలనుకునే వారికి, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునే వారికి,సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చెయ్యడానికి కనీసం 10వ తరగతి, ఇంటర్ పాస్ కావాలని కోరుకునే వారికి ఒక మంచి అవకాశం అన్నారు. ఏదో ఒక పని చేసుకుంటూ సెలవు రోజుల్లో మాత్రమే ఓపెన్ స్టడీ సెంటర్ కి వచ్చి క్లాసులు విని ఇంట్లో కూర్చొని చదువుకుంటే సరిపోతుందని తెలిపారు. ఓపెన్ 10 వ తరగతి, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు అపరాధ రుసుముతో సెప్టెంబర్ 30 వ తేదీతో ముగుస్తుందని పేర్కొన్నారు

# మతోన్మాద పాసిస్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** మతోన్మాద పాసిస్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం అని బ్రాహ్మణీయ హిందూ పాసిస్టు కూలో న్మాద దాడులకు హత్య లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎమ్మెల్యే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న కోరారు. జ్యోతిరావు బాపూ లే స్థాపించిన సత్య శోధక్ 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల వారోత్సవం లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని జ్యోతిరావు బాపూ లే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మండలం వెంకన్న మాట్లాడుతూ భారతదేశంలో నిచ్చెన మెట్ల లాగా ఉన్న కుల వ్యవస్థను వ్యతిరేకంగా సతీసహగమనం వ్యతిరేకంగా స్త్రీలకు విద్యను అందించాలని తన లక్ష్యంతో సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి చైతన్య పరచడం కోసం సత్య శోధక అనే సంస్థను ఏర్పాటు చేసి కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను పూలే ముందుకు తీసుకొచ్చి అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నేడు మనదేశంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులం పేరుతో మతం పేరుతో ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీల పై దాడులు హత్యలు వారికి అండగా ఉన్న రచయితలు విలేకరులు మేధావుల పై హత్యలు దాడులు తినే తిండి పై ఆంక్షలు ఇలాంటి అనేక సమస్యలపై ప్రశ్నించే వాళ్లను అర్బన్ నక్సల్స్ పేరుతో కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడం లాంటి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే స్థాపించిన సత్య శోధక్ స్ఫూర్తితో హిందూ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా కులోన్మాదా నికి వ్యతిరేకంగా కుల నిర్మూలనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ ఎండి జబ్బర్ పట్టణ నాయకులు తెలబోయిన కృష్ణ కుక్కమూడి యాకయ్య నూకల మురళి ఎండి కవిత కళ్యాణి అల్లి ఆకాంరం కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ గురై రెండు గేదెల మృతి

- విద్యుత్ అధికారులు నిర్లక్ష్యానికి రైతుకు రెండు లక్షల నష్టం
- నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ముందుగాల రవి అధికారులను వేడుకుంటున్నాడు





**వికారాబాద్ సెప్టెంబర్ 24 నవభూమి జిల్లా ప్రతినిధి–** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి రెండు గేదెలు మృతి చెందిన సంఘటన నవాబుపేట మండల పరిధిలోని చించల్ పేట గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది గేదెలు మేపడానికి వెళ్లిన ఎం రవి మరికొన్ని గేదెలతో పాటు పొలాల గట్టుపై మేత మెట్లు ఉన్నాయి దగ్గర్లోనే ఉన్న విద్యుత్ స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి గంజాయి దీంతో రైతు ఉన్న గేదెలతో పాలు అమ్ముకొని జీవిస్తున్నాను నాకు ఉన్న గేదెలు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బలైపోవడంతో దిక్కు లేకుండా పోయిందని థాంక్యా ఆరోపిస్తున్నారు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు గానీ రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రైతు డిమాండ్ చేస్తున్నాడు గేదెలే ఆధారంగా జీవించే ఎం రవికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామ రైతులు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## బాచుపల్లి నుండి మల్లంపేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు

# 100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేయాలి

- హెచ్ఎండిఏ, ఎన్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మల్లంపేట బిజెపి నాయకులు ఎంబరి ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 24( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ నుంచి రెడ్డీస్ ల్యాబ్ ప్రణీత్ అంటీల బాచుపల్లి వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు విపరీతమైన ట్రాఫిక్ రద్దీ నెలకొందని రోడ్డు స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని 100 ఫీట్ల రోడ్డుని వెంటనే ఏర్పాటు చేయాలని మల్లంపేట నివాసి ఈ ఆంజనేయులు కోరారు. ఎన్ఎంసి కమిషనర్ సౌజన్య, హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ పరం జ్యోతి, సీనియర్ ఇంజనీర్ యూసుఫ్ హుస్సేన్ లను కలిసిన ఆయన ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా శంభిపూర్ నుంచి మల్లంపేట బాచుపల్లి సర్కిల్ వరకు వచ్చే రోడ్డు చిన్నది కావడం వల్ల విపరీతమైన ట్రాఫిక్ రద్దీ పెరిగి గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్నదన్నారు.

హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ లో చూపించిన విధంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ అంటీల మీదుగా కత్వచెరువు ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్ లో ఉందన్నారు.అదేవిధంగా మల్లంపేట, బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం ఓల్డ్ హైదరాబాద్ బాట రోడ్డు కలదన్నారు. కానీ ప్రస్తుతం బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా ప్రణీత అంటీల వారు గోడ నిర్మించడంతో రోడ్డు ఏర్పాటుకు ఇబ్బందిగా ఉందన్నారు.



# మోడల్ స్కూల్ హాస్టల్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్,ఎస్ఎఫ్ఐ ముత్తారం మండల శాఖ అధ్యక్షుడు శ్రావణ్**



**కాటారం,సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ ఆద్వర్యంలో కాటారం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు.భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో మంగళవారం రోజున సబ్ కలెక్టర్ ఆఫీసులో మహా ముత్తారం మండలం గర్ల్స్ హాస్టల్ పనులు పూర్తి చేయాలని వినతి పత్రం అంద జేయడం జరిగింది.మహాముత్తారం మండల పరిధిలో ఉన్నటువంటి విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వర్షం కొట్టినప్పుడు వాగులు వచ్చి బస్సు ఎక్కడం, దిగడం ఇబ్బందికరంగా ఉంటుందనీ, అడవి ప్రాంతంలో ఉండడం ద్వారా విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారని అందు కోసమే దొబ్బలపాడు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ వెంటనే పనులు చేపట్టి విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కమిటీ సభ్యులు అజయ్, విష్ణువర్ధన్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు



**కాటారం,సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిది లోని దేవరాంపల్లి లో మంగళవారం రోజున ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు నమోదు చేశారు.గ్రామంలో మహిళలు చురుకుగా పాల్గొని సుమారుగా వంద మంది మహిళా సభ్యులు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ,చింతకాని మాజీ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి,జిల్లా మహిళా

# ఎమ్మెల్యే సత్యానికి మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలి

**చొప్పదండి, సెప్టెంబర్24 (నవభూమి):** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మచ్చ రమేష్ కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అని మచ్చ రమేష్ అన్నారు. మొదటిసారి ఎమ్మెల్యేలు గా గెలిచిన ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రభుత్వ విప్ గా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ కి పెద్ద దిక్కుగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ , దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రులు గా ఉన్నాకూడా ఒకరు పెద్దపల్లి జిల్లా మరొకరు సిద్ధిపేట జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో కరీంనగర్ జిల్లా కు మంత్రి వర్గం లో చోటు లేకుండా పోయిందన్నారు. కాబట్టి కరీంనగర్ జిల్లానుంచి మేడిపల్లి సత్యంకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# కల్వర్టు నిర్మించాలని కాలనీవాసుల డిమాండ్

- కల్వర్టు లేకపోవడంతో కాలనీవాసులుకు తీవ్ర ఇబ్బందులు
- కొన్ని రోజుల క్రితం వర్షం నీరు పోవడానికి కాలువ తవ్విన ఇరిగేషన్ అధికారులు





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** కల్వర్టు నిర్మించి రోడ్డు పై రాకపోకలకు ఇబ్బంది లేకుండా చుడాలని స్థానికులు,ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్ట్ డిమాండ్.గత కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి పట్టణం రాజంపేట లోని ఎర్రకుంట చెరువులో నిండిన వర్షం నీటి ని కిందకు వదలడనికి రాజంపేట నుండి మల్కాపూర్ చౌరస్తా కు వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న కాల్వర్టు పైప్ లైన్ తొలగించిన అధికారులు తిరిగి అట్టి పైప్ లైన్ వేసి కాల్వర్టు నిర్మాణం చేయడంలో ఆలస్యం చేయడంతో స్థానిక రాజంపేట, ఇందిరకాలని నుండి తోడల్ గూడెం రామ్ చెంద్ర రెడ్డి నగర్ కాలనీ,గీత నగర్, సాయి నగర్ మల్కాపూర్ చౌరాస్తా వైపు



వెళ్ళే వాహనాల రాకపోకల కు ఇబ్బందిగా మారిం దని రోడ్డు మొత్తం గుంతలు పడి ట్రాఫిక్ జాం అయ్యి,వాహన దారులకు ప్రమాదాలు జరిగి గాయాలు అవుతున్నాయని. ఇట్టి రోడ్డు నుండి అంబులెన్సులు ఇతర అత్యవసర పనులకు వెళ్లే ప్రజలకు వాహన దారులకు ప్రయాణం ఇబ్బందిగా మారిందని వెంటనే సంబందిత మున్సిపల్, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో కాల్వర్టు నిర్మాణం చేపట్టి స్థానికులకు రాకపోకలకు ఇబ్బందిగా లేకుండా చూడాలని కోరుతూ స్థానికులతో కలిసి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమం లో స్థానికులు వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె కాపర్ల సమస్యలపై తెలంగాణ పిసిసి అధ్యక్షునికి వినతి పత్రం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 24(నవభూమి):** హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ హైదరగూడలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది అని డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల గొర్రె కాపరులకు గొల్ల కురుమలకు ఆర్థిక అభివృద్ధి కోసం మినీ పాల డైరీలు ఏర్పాటు చేసి యాదవ కార్పొరేషన్ ద్వారా 75% సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని మరియు రాష్ట్రవ్యాప్తంగా 19 నుండి 20% ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ ప్రాధాన్యత ఇవ్వాలని చదువుకున్న గొల్ల కురుమ యువతీ యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాడి పశువులు అడవిలోకి వెళ్లకుండా ఫారెస్ట్ అధికారులు వేధిస్తున్న గొల్ల కురుమలకు అడవిలో పశువులు మేపుకొనుటకు హక్కులు కల్పించాలని ప్రతి మండలానికి ఒక వారసంత జిల్లా కేంద్రంలో మాంస విక్రియ కేంద్ర మార్కెట్లను కమ్యూనిటీ కాలనీ నిర్మించాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి



గొల్ల కురుమలకు తగిన న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భీమారం మండలం సంఘం యూత్ అధ్యక్షులు బోయిని మహేష్ యాదవ్,పోడేటి రవి,రమేష్ యాదవ్ మధు యాదవ్ ప్రకాష్ లు పాల్గొన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం,

## రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో రాజీ పడవచ్చు

- జాతీయ మెగా లోక్-అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి
- సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన డబ్బు త్వరగా బాధితులకు అందే విధంగా చూడాలి.. : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్






**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** జాతీయ మెగా లోక్-అదాలత్, సైబర్ నేరాలు మరియు ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ గురించి జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూర్ రూపేష్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈనెల 28వ తేది జాతీయ మెగా లోక్-అదాలత్ ను పురస్కరించుకొని వీలైనంతవరకు ఎక్కువ కేసులలో రాజీ కుదిర్చేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో ఇరువర్గాలు రాజీపడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులను క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా బాధితులకు అందేవిధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ విషయమై స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.

## బూరుగుపల్లి కాసులబాద్ పంచాయతీ కార్యాలయాలను అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో విజయలక్ష్మి





**మోమిన్‌పేట-నవభూమి:** మోమిన్ పేట మండలంలోని బూరుగుపల్లి కాసుల బాద్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేయించాలని మురుక్ కాల్వలు నీటి నిలువ కుంటలు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని కార్యదర్శులను ఆదేశించారు అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలతో మాట్లాడుకోహరం చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు చిన్నారులకు గర్భిణీలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని ప్రతినిత్యం గుడ్లు పాలు వంటివి సరఫరా చేయాలని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## అప్పాజీపల్లి స్వచ్ఛత హి సేవా



**నర్సాపూర్ నవభూమి :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమం అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ పాఠశాల నందు స్వచ్ఛత, పరిసరాల శుభ్రత పాటించాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ స్వచ్ఛ్ భారత్ మిషన్ యొక్క మూడవ వార్షికోత్సవం గాంధీ జయంతి వచ్చే అక్టోబర్ 2వ తేదీన సముచితమైన రీతిలో జరుపుకునేందుకు వీలుగా దేశవ్యాప్తంగా పరిశుభ్రతతో కూడిన వాతావరణాన్ని సృష్టించాలని ప్రజలకు సూచించారని. సెప్టెంబర్ 15-అక్టోబర్ 2 మధ్య కాలంలో స్వచ్ఛతా కళాశాలలో, స్వచ్ఛంద సంస్థలు , పాఠశాలలోస్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణ , గ్రామ పంచాయతీ సెక్రటరీ ఫణీంద్ర , స్కూల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపాలిటీ కార్మికుని మృతి

**చొప్పదండి, సెప్టెంబర్ 24 (నవభూమి):** చొప్పదండి పట్టణానికి చెందిన మున్సిపాలిటీ కార్మికుడు కల్లేపల్లి అశోక్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## బీసీ కమిషన్ కార్యాలయంలో కలిసి మెమోరెండం అందజేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర అభివృద్ధి సంస్థ సంఘం, తెలంగాణ మత్స్య కారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ , మెట్టు సాయికుమార్ ఆధ్వర్యం లో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ ని బీసీ కమిషన్ కార్యాలయం లో కలిసి మెమోరెండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గంగ పుత్రులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగిన ప్రాధాన్యం కలిగించాలని మరియు బీసీలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను అందరికి తెలిసేలా వెబ్ సైటులో పొందుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ .సుదర్శన్ రావు , సలహా దారులు, సురేశ్ ఆనంద్, పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

- సీఈఓ సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఎస్-ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్ ఉన్న ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు అన్ని పెండింగ్ దరఖాస్తులపరిష్కరించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు క్షేత్రస్థాయిలో సేకరించి, ఎన్నికల సంఘం




నియమ నిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేసిన మీదట అలాంటి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. డెమోగ్రాఫికల్ సిమిలారిటీలు కలిగిన వాటిని జాబితా నుండి తొలగించేందుకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల ఎన్నికల సమయంలో హడావుడి పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. కాగా, ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, ఎస్ఎస్ఆర్ -2025 తో ముడిపడిన అంశాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. వారితో సమావేశాలు నిర్వహించే సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా నోటీసుల ద్వారా కోరాలని సీఈఓ సూచించారు. కొత్త ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలని అన్నారు. కాగా, మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానాలతో పాటు, ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ స్థానాల పరిధిలోని ఓటర్ల పేర్ల నమోదు కోసం ఈ నెల 30న పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ డి ఓ లు తహసీల్దార్ లు,ఎన్నికల సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## పలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ప్రత్యేక బృందం

**కాటారం,సెప్టెంబర్ 24 నవభూమి ప్రతినిధి:** కాటా రం మండల కేంద్రం లోని దేవరాంపల్లి, సుందరాజ్ పేట, కొండంపేట అంగన్వాడి కేంద్రాలను మంగళవారం రోజున రాష్ట్ర కేంద్ర బృందం పరిశీలించడం జరిగింది.ప్రీ స్కూల్,గ్రౌత్ మార్నింగ్ గురించి సక్రమంగా జరుగు తున్నాయా, లేదా అని తెలుసుకున్నారు. అంగన్వాడీ పిల్లలతో ప్రీ స్కూల్ కార్యక్రమాలు చేయించారు. పిల్లల బరువులు, ఎత్తులు కొలుతలు నిర్వహించి పిల్లలు ఎత్తుకు తగ్గట్టుగా బరువు ఉండాలని సూచించారు.పిల్లలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వాలి అని సూచించారు.అంగన్వాడి సెంటర్ లో పని తీరును చూసి రాష్ట్ర ప్రత్యేక బృందం అభినందించారు.ఈ కార్య క్రమంలో ప్రత్యేక బృందంతో పాటుగా మహాదేవపూర్ సిపిడిఓ రాధిక రెడ్డి,భూపాలపల్లి సిపిడిఓ అవంతి,సూపర్ వైజర్ లు వీణ, రమాదేవి, నాగరాణి,బిసి స్వప్న,అంగన్వాడి టీచర్ లు కమలాదేవి,కల్యాణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.





## నేషనల్ లోక్ అదాలత్ (వన్ టైం సెటిల్మెంట్)

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 24 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భీమారం శాఖ లో గతంలో రుణాలు తీసుకొని చెల్లించనీ మొండి బకాయిదారులు ఈ నెల 28 తేదీ శనివారం రోజున జరిగే నేషనల్ లోక్ అదాలత్ లో పాల్గొని వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రుణ విముక్తులు కావాలనీ, భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి.సుబ్బారెడ్డి తెలిపారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మొండిబకాయి ఖాతాదారులు సద్వినియోగపరుచుకోవాలనీ వారు తెలిపారు, మొండి బకాయి ఖాతాదారులు నేరుగా బ్యాంకు మేనెజర్ కానీ ఫీల్డ్ ఆఫీసర్ ను గానీ సంప్రదించగలరని తెలియజేశారు.

## కబ్జాదారులతో ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కు

**చొప్పదండి, సెప్టెంబర్24(నవభూమి):**బ్రాహ్మణ కుంట కబ్జాదారులతో ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కు అయినారని ఆల్ ఇడియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్ ఆరోపించారు. చొప్పదండి బ్రాహ్మణికుంటను సందర్శించిన నీటిపారుదల శాఖ అధికారులు బ్రాహ్మణ కుంట కబ్జాలు చేసుకోవడానికి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖం లోనే నిర్ణయించి రెవెన్యూ అధికారులకు తప్పుడునివేదికలిచ్చారని అన్నారు. మంగళవారం పరిశీలనకు వచ్చిన అధికారులు మళ్లీ అదే తప్పు చేస్తున్నారని విమర్శించారు. బ్రాహ్మణ కుంటలో కబ్జా చేసిన వారితో కలిసి సందర్శన చేయడమేమిటని రెవెన్యూ అధికారులకు, మీడియాకు ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా దొంగ చాటున వచ్చిపోవటం సిగ్గుచేటని అన్నారు.

## పి మహేందర్ రెడ్డిని ఘనంగా సత్కారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర మాజీ మంత్రి , ఎమ్మెల్సీ పి. మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు పి మహేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు సాల్వలతో సన్మానించారు